156) సామంతం

ప॥ నెప్పున ధర్మ పుణ్యము నీచేతి దింతే। యెప్పుడు గాచిన గావు మింతా నీచిత్తము ॥

చ॥ యేవల నరుడు లేక యెద్దే తా దున్నునా। నీవు సేయించక వేరే నే బుణ్యము సేసేనా।
దేవుడ సూర్యుడు రాక తెల్లవారునా రేయి। వేవేగ నీకృపగాక విజ్ఞానినౌదునా ॥

చ॥ కమ్మరవాడు లేకే కుండ తా బుట్టునా। నెమ్మి నీవు పుట్టించక నేనే పుట్టితినా।
వమ్ముల రాట్నము నిలువక గుండ్రలు నిల్చునా। పమ్మి నీయప్పణ లేక భవములు మానునా ॥

చ॥ మక్కువ మగడులేనిమనువు గలుగునా। లెక్కించి యంతర్యామివి లేనినే నున్నాడనా।
చక్కగ శ్రీవేంకటేశ శరణనేబుద్ధి నాకు। తక్కక నీవియ్యకుంటే దాసుడు నేనౌదునా ॥